ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :131 శనివారం మార్చి 7 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ముందుగానే మండుతున్న ఎండలు

-మార్చి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు పెరుగుదల

-ఆరు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు








హైదరాబాద్, 6 మార్చి (మన ప్రజా ప్రతినిధి): తెలంగాణలో వేసవి తన ప్రభావాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమైంది. తాజాగా ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో కూడా 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే సుమారు 2.2 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేస్తూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు. ఈ వారంలో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒకటి నుంచి ఒకటిన్నర డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు పొడి, వేడి గాలులు వీస్తుండటమే ఈ తీవ్రతకు ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా తగినంత నీరు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు వ డదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున చల్లని ప్రదేశాల్లో ఉండాలని నిపుణులు పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



-మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ప్రారంభం

-99 రోజుల కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం

-ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు




మహబూబ్‌నగర్, 6 మార్చి (మన ప్రజాప్రతినిధి): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మూడవ విడత సమావేశం నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాల్లో సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా చేరవేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బేగంపేట వాతావరణ కేంద్రానికి... బాంబు బెదిరింపు మెయిల్



-కార్యాలయంలో 14 బాంబులు పెట్టామని హెచ్చరిక

-తనిఖీల్లో పేలుడు పదార్థాలు లేవని నిర్ధారణ

-బెదిరింపు మెయిల్ ఫేక్ అని పోలీసులు స్పష్టం



హైదరాబాద్, 6 మార్చి (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లోని బేగంపేట వాతావరణ కేంద్రం కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో కలకలం రేగింది. కార్యాలయంలో 14 బాంబులు పెట్టామని, అవి మధ్యాహ్నం సమయంలో పేలుతాయని మెయిల్‌లో పేర్కొనడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. జాగ్రత్త చర్యగా కార్యాలయంలో ఉన్న సిబ్బందిని బయటకు పంపించి బాంబు స్క్వాడ్‌తో పాటు పోలీసు బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. తనిఖీల అనంతరం కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని బాంబు స్క్వాడ్ అధికారులు నిర్ధారించారు. దీంతో ఈ బెదిరింపు మెయిల్ నకిలీదిగా పోలీసులు తేల్చారు. ఇటీవల హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఇలాంటి బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి బెదిరింపు మెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## జగన్ పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

-బడ్జెట్‌పై అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగం

-గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

-ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అని ప్రశంస



అమరావతి, 6 మార్చి (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లులపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్రం దాదాపు 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని కొనియాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సామాజిక భద్రతా పెన్షన్ల కోసం రూ.33 వేల కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న సాహసోపేత నిర్ణయమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపొందించారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.12,250 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన విమర్శించారు. విద్యుత్ సంస్థలు మొత్తం రూ.1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూడౌన్ పేరుతో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించామని చెప్పారు. గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల అప్పులతో పాటు రూ.35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని, అందులో ఇప్పటికే రూ.25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. అదేవిధంగా గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడంతో రూ.8,700 కోట్ల కేంద్ర నిధులు వినియోగం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని తెలిపారు. “నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు, భావితరాల కోసం” అనే రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, భావితరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు.

## నెయ్యి అంశాన్ని ప్రభుత్వం వక్రీకరిస్తోంది వైవీ సుబ్బారెడ్డి

-టీటీడీ చైర్మన్‌పై ఆరోపణలపై స్పందన

-శ్రీవారి సన్నిధిలో పొరపాటు జరిగితే దేవుడే చూస్తాడని వ్యాఖ్య

-వెంకటేశ్వరస్వామిపై జగన్‌కు సంపూర్ణ విశ్వాసం ఉందని పేర్కొనడం



తిరుపతి, 6 మార్చి (మనప్రజాప్రతినిధి): తిరుమలలో నెయ్యి కల్తీ అంశంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఈ అంశాన్ని కూటమి ప్రభుత్వం వక్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు. శ్రీవారి సన్నిధిలో ఏదైనా పొరపాటు జరిగితే దేవుడే చూసుకుంటాడని ఆయన వ్యాఖ్యానించారు. టీటీడీ చైర్మన్‌పై నిందలు వస్తున్న నేపథ్యంలో తప్పు ఉంటే ఒప్పుకోవడం మంచిదని అన్నారు. అలాగే వెంకటేశ్వరస్వామిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు సంపూర్ణ నమ్మకం ఉందని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నెయ్యి విషయంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ కాలంలోనే తప్పు జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వం నిజాలను వెల్లడించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు.

# వీర జవాన్లకు అమిత్ షా నివాళులు

**-ముండాలి శిక్షణ కేంద్రంలో కార్యక్రమం**
**-సీఐఎస్ఎఫ్ అమరుల స్మారకానికి పుష్పాంజలి**
**-సేవలో ప్రాణత్యాగం చేసిన జవాన్లకు గౌరవం**



6 మార్చి (మనప్రజాప్రతినిధి): కేంద్ర గృహ మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా ఒడిశా రాష్ట్రంలోని ముండాలి శిక్షణ కేంద్రంలో సీఐఎస్ఎఫ్ అమర జవాన్లకు నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సీఐఎస్ఎఫ్ సిబ్బందిని స్మరించుకుంటూ అమర వీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి గౌరవ నివాళులు తెలిపారు. ముండాలిలోని సీఐఎస్ఎఫ్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన జవాన్ల సేవలను కేంద్ర మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా పూర్తి గౌరవాలతో కార్యక్రమం నిర్వహించబడింది. సేవలో ప్రాణత్యాగం చేసిన సిబ్బంది త్యాగం దేశానికి స్ఫూర్తిదాయకమని అధికారులు పేర్కొన్నారు. భద్రతా దళాల ధైర్యసాహసాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సీఐఎస్ఎఫ్ తమ అమర వీరుల పట్ల గల గౌరవం, కృతజ్ఞతను మరోసారి చాటుకున్నట్లు అధికారులు తెలిపారు.

# పరీక్షకు వెళ్లిన అక్కాతమ్ముళ్లను బాబాయ్ హత్య

**-మధ్యప్రదేశ్‌లో దారుణ ఘటన**
**-కుటుంబ ఆస్తి వివాదమే కారణమని అనుమానం**
**-నిందితుడి కోసం పోలీసుల గాలింపు**



6 మార్చి (మనప్రజాప్రతినిధి): చేతిలో హాల్‌టిక్కెట్లు పట్టుకుని పరీక్షా కేంద్రానికి బయలుదేరిన అక్కాతమ్ముళ్లను వారి సొంత బాబాయ్ హత్య చేసిన ఘటన మధ్యప్రదేశ్‌లో కలకలం రేపింది. సీహోర్ జిల్లాలోని ధరమ్‌పురి గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. కుటుంబ ఆస్తి వివాదాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ధరమ్‌పురి గ్రామానికి చెందిన శీతల్ (20), కుల్దీప్ (18) శుక్రవారం ఉదయం తమ బోర్డు పరీక్షలకు హాజరయ్యేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. అయితే ఇంటి నుంచి కొద్దిదూరం వెళ్లగానే దారిలో పొంచి ఉన్న వారి బాబాయ్ హరిసింగ్ మాలవీయ కర్రతో దాడి చేశాడు. విచక్షణారహితంగా దాడి చేయడంతో ఇద్దరూ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు సమాచారం. పరీక్షలకు వెళ్లిన పిల్లలు రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉండటం చూసి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి చేతిలో ఉన్న హాల్‌టిక్కెట్లు రక్తంతో తడిసిపోవడం గ్రామస్తులను కలచివేసింది. పిల్లలు చదువుకుని కుటుంబానికి వెలుగునిస్తారని ఆశించిన తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. కుటుంబ ఆస్తి తగాదాలే ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దారుణానికి పాల్పడిన హరిసింగ్‌పై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జంట హత్యలతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. హత్య అనంతరం పరారైన నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి.... బీఆర్ఎస్ ఆర్థిక సహాయం

**-విధుల్లో ఉండగా గుండెపోటుతో మృతి చెందిన దామోదర్**
**-కుటుంబానికి రూ.5 లక్షల సహాయం ప్రకటించిన కేటీఆర్**
**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కు అందజేత**



హైదరాబాద్, 6 మార్చి (మనప్రజాప్రతినిధి): విధుల్లో ఉండగా గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం అందించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు దామోదర్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల జీడిమెట్లలో జరిగిన కార్యక్రమాన్ని కవర్ చేస్తూ దామోదర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొనగా, విధులు నిర్వహిస్తున్న సమయంలోనే ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. దామోదర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కేటీఆర్ ప్రకటించారు. ఆ హామీ మేరకు ఆయన తరపున బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దామోదర్ మరణం పట్ల పార్టీ నాయకులు మరోసారి సంతాపం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో రెండు స్పా సెంటర్లపై పోలీసుల దాడులు

**-కేపీహెచ్‌బీ పరిధిలో ఆకస్మిక తనిఖీలు**
**-నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తింపు**
**-20 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



హైదరాబాద్, 6 మార్చి (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు స్పా సెంటర్లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తనిఖీల సందర్భంగా స్పా సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. దీనికి సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.దాడి సమయంలో మొత్తం 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బంగారం ధరల పెరుగుదలతో చైన్ స్నాచింగ్‌ల భయం



సరుబుజ్జిలి, మర్చి 6 (ప్రజాప్రతినిధి ):శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం లో బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్‌లు వంటి నేరాలు పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సరుబుజ్జిలి ఎస్సై బి. హైమవతి హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలకు చెవి, ముక్కులకు బంగారు ఆభరణాలు వేయవద్దని, వారిని ఒంటరిగా బయటకు పంపకూడదని సూచించారు. మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు భారీ బంగారు ఆభరణాలు ధరిం చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్మానుష్య ప్రాం తాల్లో రాకపోకలు తగ్గిం చాలని తెలిపారు. రాత్రి సమయంలో బైక్‌పై బంగారం ధరించి శుభకార్యాలకు వెళ్ల డం మానుకోవాలని, తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే ఆభర ణాలు ధరించకూడదన్నారు. అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వకూడదని, ప్రయాణం సాధ్య మైనంత వరకు హైవేలు, రద్దీ రోడ్లపైనే సాగించాలని సూచిం చారు. ఒంటరిగా ఉండే మహిళలు గేట్లు, తలుపులకు ఎప్పుడూ తాళం వేసి ఉంచా లని, అపరిచితులతో ఎక్కు వగా మాట్లాడకూడదని, ఇంట్లో ఒంటరిగా ఉన్నామని ఎవరికీ చెప్పవద్దని తెలిపారు. ఇంట్లో బంగారం ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో భద్రపరచా లని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల నెల రోజులుగా చైన్ స్నాచింగ్ ఘటనలు పెరిగిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరి స్థితుల్లో వెంటనే 100 లేదా 112కు కాల్ చేయాలని ఎస్సై బి. హైమవతి పేర్కొ న్నారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా పరిశుభ్రత, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని బొమ్మల రామారం మండలం నాగినేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామం లో చేపట్టిన పరిశుభ్రత పనుల పై సంబంధిత అధికారులతో చర్చించారు. కలెక్టర్ గ్రామంలో పర్యటిస్తూ పరిశుభ్రత,పారిశుధ్యం పనులు గ్రామం లో పూర్తి స్థాయి నిర్వహించాలన్నారు. గ్రామంలో ప్రతి కాలనీ లో చెత్త లేకుండా శుభ్రం చేయాలన్నారు . మురికి కాల్వ లను, రోడ్డు లకు ఇరువైపులా ఉన్న చెత్త ను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలన్నారు.వాటర్ ట్యాంక్ లు ప్రతి నెల క్లీన్ చేయాలన్నారు.అదేవిధంగా ఆర్థిక సంవత్సరానికి మార్చి నెల చివరి నెల కావడం తో ఇంటి పన్నులను వసూలు చేసి కూడా క్లియర్ చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీ రాములు, ఎంపీడీవో, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ప్రారంభం




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్: రాంపల్లి గ్రామం లో శుక్రవారం రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 06 నుండి15 తేదీ వరకు పరిశుభ్రత పారిశుధ్యం, సమస్త గత నిర్వహణ రికార్డుల నిర్వహణ మరియు పరిపాలన సామర్థ్యంపై రాష్ట్ర వ్యాప్త ప్రత్యేక డ్రైవ్ సంబంధిత అధికారులకు తగు చర్యలు నిమిత్తం సూచనలు జారీ చేయడం రోజు వారి కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలు అంగన్వాడీలు బస్టాండ్ ఇతర ప్రభుత్వ కార్యాలయలను శుభ్రపరచడం, గ్రామంలో పేరుకుపోయిన చెత్త తొలగింపు,స్వేకరణ పై ప్రత్యేక డ్రైవ్ రోడ్లు శుభ్రపర చడం,కాలువల శుభ్రపరచడం గ్రామపంచాయతీ పరిసరాలు బ్లీచింగ్ చేయడం వాటర్ ట్యాంకు శుభ్రత ఉపయోగంలో లేని బోర్వెల్స్ మూసివేత, పంచాయతీ ఆస్తుల మెయింటెనెన్స్, గ్రామంలో వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి చేసే వారితో సమావేశం ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించడం తదితర పనులను రోజు వారీగా చేపడుతున్నటు సర్పంచ్ బొమ్మ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్ తెలియజేశారు. అనంతరం పెండింగ్ లో వున్నా సిసి రోడ్ సంబంధించిన చెక్కు4,43491ను నిర్వహకులు అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతం



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం బొమ్మలరామారం మండలం నాగినేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారుకార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ తండ్రి పెంటయ్య,ఈరోజు అనారోగ్యంతో మరణిం చారు. విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి,వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు



## రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో 'గిఫ్ట్ ఎ స్మైల్' విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల మార్చి,06 సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశానుసారం, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డు రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది కూడా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహంరాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవసరమైన పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లను నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఒగ్గు రాజేశం, 24వ వార్డు కౌన్సిలర్ బుర్ర మల్లికార్జున్, బీఆర్ఎస్వీ నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు."ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శ్రద్ధగా చదివి, ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కేటీఆర్ గారి లక్ష్యం." అని వారు పేర్కొన్నారు.పాల్గొన్న ముఖ్య నాయకులుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అలువల ఈశ్వర్, 11వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు పచునూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు తీగల ప్రవీన్, సీనియర్ నాయకులు గోరిత్యాల శ్రీకాంత్, నరేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు అరెల్లి వినయ్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీపీఎస్ బండనాగారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండలం ,బండనాగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర బాధ్యతలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంపాలన ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ మరియు బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారుకార్యక్రమానికి కాంగ్రెస్ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మరియు బండనాగారం గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు,హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే బాధ్యతలను నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. హేమా రాణి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ రజిత,పీటీఎఫ్ సభ్యుడు నర్సయ్య,గ్రామ వార్డు మెంబర్ శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## హనుమంతాపూర్‌లో భూమి పూజలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలం హనుమంతాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్,ఉప సర్పంచ్ పూల కిరణ్,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## గృహిణి అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, మార్చి 06: మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట మండలం, నాగసానిపల్లి గ్రామానికి చెందిన అట్టెం మమత (33) అనే గృహిణి నిన్న రాత్రి నుండి కనిపించకుండా పోయినట్లు చేగుంట పోలీసులు తెలిపారు. మమత భర్త యాదగిరి, ఆమె నిన్న రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్ని చోట్లా వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో, మమత మామ అట్టెం లక్ష్మయ్య చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మమత ముదిరాజ్ కులానికి చెందిన వారని సమాచారం. ఈమె గురించి ఏదైనా సమాచారం తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం నేడు(శనివారం) శంకుస్థాపన కార్యక్రమం అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు

మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్లమార్చి,06 :నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం:న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, శ్రీమతి రాధిక జైస్వాల్, శ్రీ పి లక్ష్మణ చారి, శ్రీ ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు




## పేదవారి సొంతింటి కల నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇండ్లలను ప్రారంభించిన జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం,వీరన్న పేట గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది పేదింటి కల,అలాంటి కలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడ రాజీలేకుండా ఒక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తూ వారి ఇంటి పెద్ద కొడుకుగా ప్రజల మనసుల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్నారని, రానున్న మరి కొద్ది రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జనగామ నియోజకవర్గం లో ముఖ్యంగా చేర్యాల ప్రాంతానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తీసుకువస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మంజే మల్లేశం,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాకేష్ కృష్ణన్, సీనియర్ నాయకులు కాటన్ సంజీవయ్య,మాజీ సర్పంచి కొండపాక బిక్షపతి,గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెద్దింటి రాకేష్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు కొండాపురం మధు,పోకల పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు.



## మర్మాముల గ్రామంలో నూనె గింజల పంటల ప్రోత్సాహక కార్యక్రమం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, మద్దూరు మండలం,మర్మాముల గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నూనె గింజల పంటల ప్రోత్సాహక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మర్మముల గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తిరుపతి యాదవ్,పాల్గొని,రైతులకు నూనె గింజల పంటల సాగు ప్రాముఖ్యతను వివరించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీడీఓ, మద్దూరు,ఏవో,హౌసింగ్ ఏఈ,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా. పల్లా

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజున వివిధ వివాహ శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. దుద్దెడ టోల్ గేట్ సమీపంలోని శ్వేష్ణవి ఫంక్షన్ హాల్‌లో కొమురవెల్లి మండలం మరిముస్త్యాల గ్రామానికి చెందిన పుల్లం తిరుపతి,కుమారుడి వివాహ వేడుకలకు జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే చేర్యాల పట్టణ కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మంది ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ప్రభుత్వ పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 06:చేగుంట మండల పరిధిలోని చిన్న శివనూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, తమ నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల వాతావరణం ఒక్కరోజు పండుగ గా మారిపోయింది. విద్యార్థులు డీఈఓగా , ఎంఈఓగా , ప్రధానోపాధ్యాయులు గా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణను వారు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతుల్లో పాఠాలు బోధిస్తూ,తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. బోధనలో వారు చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అందరినీ మెప్పించింది.విద్యార్థులు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా వివరించడం, తరగతిలో క్రమశిక్షణ పాటించేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, సమన్వయ నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల ఉపాధ్యాయ బృందంఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ , ఉపాధ్యాయులు రాములు, రాజశేఖర్ రెడ్డి, చక్రిదర్, సుధాకర్, రాజశేఖర్, రాజు, పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు ప్రేరణనిస్తాయని ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్యూటీ పార్లర్ శిక్షణ కోర్సును ప్రారంభించిన ఎంఈఓ శంకర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 6:మెదక్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (గర్ల్స్) లో విద్యార్థినులను వృత్తి నైపుణ్యాలతో సాధికారత కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు బ్యూటీ పార్లర్ శిక్షణా కోర్సును శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంఈఓ ఆర్. శంకర్ మాట్లాడుతూ యువతుల భవిష్యత్తుకు నైపుణ్యాభివృద్ధి చాలా ముఖ్యమని అన్నారు. బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగానికి సంబంధించిన శిక్షణ కోర్సులు యువతులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకుదోహదపడతాయని తెలిపారు. విద్యార్థినులు ప్రొఫెషనల్ బ్యూటీ టెక్నిక్స్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో స్వంతంగా బ్యూటీ పార్లర్లు, సలోన్లు ప్రారంభించడమే కాకుండా బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కూడా పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని శిక్షణను శ్రద్ధగా నేర్చుకోవాలని, తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇలాంటి శిక్షణా కోర్సులు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా యువతుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం మరియు వ్యాపార నైపుణ్యాలను పెంపొందిస్తాయని చెప్పారు.ఈ సందర్భంగా టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (గర్ల్స్) లో ప్రిన్సిపల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థినులకు నైపుణ్యాధారిత విద్య అందించి వారి భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలను విద్య మరియు నైపుణ్యాలతో సాధికారత కల్పించడం ద్వారా అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి బలమైన అడుగు పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం



మన ప్రజా ప్రతినిధి కొండపాక (కుకునూరు పల్లి)మండల్: పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల అకౌంట్లో వేస్తామని చెప్పి మాట తప్పుతుందని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమ్ముల బాల్ నర్సయ్య రాష్ట్ర ప్రభుత్వాని గుర్తు చేశారు. శుక్రవారం రోజున కొండపాక సమకృత కార్యాలయం ముందు, కొండపాక,కుకునూరు పల్లి ఎంపీడీవోల ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీవోలు వెంకటేశ్వర రావు, రాంప్రసాద్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చెప్పిన మాటలు నేటికీ అమలు కాలేదని రెండు సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ, పంచాయతీ కార్మికులకు గతంలో ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి నేరుగా వేతనాలు చెల్లించిందని,ఎన్నికలకు ముందు తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామనిఇప్పుడు కార్మికుల వేతనాలు గ్రామపంచాయతీ పాలకవర్గాలే చెల్లించాలని రెండో తారీఖు నాడు పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుండి సర్కులర్ జారీ చేయడం ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామపంచాయతీలో ఉండేది అరకురానిధులే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి పంచాయతీలకు నిధులు సక్రమంగా కేటాయించపోగా కేంద్రం ఇచ్చే నిధులనుండే, పంచాయతీలలో అభివృద్ధి పనులు వివిధ ఖర్చులు మరియు కార్మికుల వేతనాలు చెల్లించాలంటే పంచాయతీలకు బడ్జెట్ సరిపోదని, ఇప్పటికే అనేక పంచాయతీలలో గత సర్పంచులు కార్యదర్శులు వివిధ రకాల ఖర్చులకోసం నిధులు ఖర్చుపెట్టి ఉన్నారని అట్టి బకాయి నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోగా 15 ఫైనాన్స్ నిధులను ఉండే కార్మికుల జీతాలు చెల్లించాలని అనడం, కార్మికుల జీతాలు ఇవ్వకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు.దీనిపై దశలవారీగా కార్మికులము ఐక్యమై ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.ఇప్పటికే ఒక్కొక్క గ్రామపంచాయతీలో మూడు, నుండి ఐదు నెలల బకాయి జీతాలు ఉన్నాయని, ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికులకు ఎనిమిది నెలలు 12 నెలలు18 కూడా వేతనాలు పెండింగ్ ఉన్నాయని ఇలాంటి సందర్భంలో స్థానిక పాలకుల వేతనాలు చెల్లించాలని నిర్ణయం సరైంది కాదని కార్మికులను బానిసత్వం లోకి నేట్టే నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆరుట్ల నర్సింలు భోగి సాయికుమార్ నాగరాజు గజ్జ నర్సింలు పల్లె శ్రీనివాస్ గొడుగు నారాయణ ఆకారం రవి దబిట సుధాకర్ దాసరి రాజు పొట్టల నరహరి లక్ష్మణ్ లక్ష్మి వెంకటరవ నాగవ కనకవ్వ రమణాచారి చంద్రయ్య ఎల్లయ్య మొరిగే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి







మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం,బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్ ను సందర్శించి.. కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అని అలాగే...వంట సరుకుల నాణ్యతను,గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పాఠశాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు .అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. ఉదయం అల్పాహారం ఏం పెట్టారు? ఎలా ఉంది? అని ఆరా తీశారు.మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఓ గీత,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించాలి



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ఈరోజు జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సూర్యాపేట జిల్లా ఎస్ పి నరసింహ వారి ఆదేశానుసారం వచ్చే వారంలో పదో తరగతి పిల్లలకు వార్షిక ఎగ్జామ్స్ ఉన్నందున పిల్లలు ఆందోళన చెందకుండా,పరీక్షల దృష్ట్యా భయపడకుండా వారికీ భయం లేకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది మరియు నేరేడుచర్ల పోలీస్ తరఫున పిల్లలకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ బట్టు మధు పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా స్వయంపాలనా దినోత్సవం




-విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన స్వయంపాలన వేడుకలు

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయంపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాల పరిపాలన బాధ్యతలను స్వీకరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపా ధ్యాయులుగా మరియు జిల్లా విద్యాధికారులుగా వ్యవహరిస్తూ పాఠశాల నిర్వహణను చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జె.రాజు విద్యార్థి జిల్లా విద్యాధికారి గా,ఇ. సిరిచందన్ ,ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించి, పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించారు. స్వయంపాలన ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుత భావం పెంపొందుతాయనిఉపాధ్యాయులు తెలిపారు. వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్, ఉపాధ్యాయులు,ఐ.శైలజ,బి.సత్యనారాయణ,ఎం.భిక్షపతి,డా. ఎం.రాజేశ్వరి,జి. యాకు రెడ్డి,బి.కృష్ణ,ఎండీ. ముజీబ్,తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించా

# అభివృద్ధి పరుగులు తీస్తున్న గోపాల్ నగర్

-సీసీ రోడ్లతో గోపాల్ నగర్‌కు కొత్త రూపురేఖలు
-మౌలిక సదుపాయాల దిశగా గోపాల్ నగర్ ముందడుగు
-సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశరాములు నేతృత్వంలో అభివృద్ధి పనులు వేగం



మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులను గోపాల్ నగర్ సర్పంచ్ కళ్యాణి పరుశరాములు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. మట్టి రోడ్ల వల్ల వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ కళ్యాణి పరుశరాములు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గోపాల్ నగర్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరశురాములు,ఉప సర్పంచ్ చింతల కర్ణాకర్,మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్,వార్డు మెంబర్లు తూర్పాటి జానీ,మహాలక్ష్మి సుభాష్,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మెన నర్సింలు,పస్తం రమేష్, పత్తి ఎల్ల స్వామి,తూర్పాటి యాదగిరి,వర్మ,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



హుస్నాబాద్ మార్చి. మన ప్రజా ప్రతినిధి. 6:హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ వి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటికల రాజమణి, చీరాల స్వరూప,తంగలపల్లి లచ్చవ్వ, పొన్నబోయిన రాజేశ్వరి, పోనగంటి మంగ,శివ నాధుని శ్రీవాణి, తాటిపల్లి రవీందర్ రెడ్డి లకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూపాయలు 1 లక్ష 116 లను అందజేశారు. కళ్యాణ లక్ష్మి గ్రామ లబ్ధిదారులకు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ కు గ్రామ ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ ఛైర్మన్ బంక చందు,డైరెక్టర్ బి. శ్రీనివాస్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు పోలు సంపత్, కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు, హరీష్ , వార్డు సభ్యులు రాజు, తిరుపతి గ్రామ కర్యదర్శి ప్రసాద్, జిపిఓ రాజు, మండల రెవెన్యూ అధికారులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మార్కు ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి



హుస్నాబాద్ మార్చి. //మన ప్రజాప్రతినిధి. 6:రైతులను నిలువు దోపిడీ చేస్తున్న వ్యాపారాలు మరియు ట్రేడర్లు ప్రభుత్వ ధర 2400 ఉంటే ప్రైవేట్ వ్యాపారులు 1800 రూపాయలకే కొంటూ ఒక్కొక్క క్వింటాలుకు ఐదు కిలోలు తరువు పేరుతో నిలువు దోపిడీ చేయుచున్నారు రైతులకు న్యాయం చేయడంలో వ్యాపారులను కట్టడి చేయడంలో మార్కెట్ పాలకవర్గము మరియు మార్కెట్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందినారు బహిరంగ కొనుగోలు చేస్తున్న రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోక వ్యాపారులతో మరియు ట్రేడర్లతో కుమ్ముకు అయిన మార్కెట్ పాలకవర్గము మరియు మార్కెట్ అధికారులు వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా రైతుల మొక్కల కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ లేకుంటే పెద్ద ఎత్తున రైతులతో మార్కెట్ యార్డ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న అవినీతిపై మరియు పాలకవర్గ అవినీతిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ రెడ్డి కోరడం జరుగుతుంది మార్కెట్ యార్డు ఎందు జరిగే అవినీతిపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ మరియు విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి భవదీయ కవ్వ వేణుగోపాల్ రెడ్డి భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్

# వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ




మనప్రజాప్రతినిధి //తేదీ06/03/2026 శుక్రవారం:తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని వాహనదారులకు అవగాహన కల్పించారు , ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు వాహనాల పనికి సమయంలో పోలీసులు అడిగిన సమాచారం వెంటనే ఇవ్వాలని కోరారు అతివేగంగా డ్రైవింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన చెప్పారు ఇప్పటికైనా వాహనదారులు అతివేగాన్ని మానుకొని ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం అని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



హుస్నాబాద్ మార్చి.//మన ప్రజా// ప్రతినిధి. 6: పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున గారు, లక్ష్మారెడ్డి గారు,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ గారు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# పరిశ్రమలకు ప్రోత్సాహం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా బోడుప్పల్: తెలంగాణ రాష్ట్రం లో శాస్త్ర సాంకేతిక రంగానికి సంబంధించిన నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్నామని రాష్ట్ర ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు ... మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి లో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ నూతన కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు ...గత ఇరవై సంవత్సరాలుగా శాస్త్ర , సాంకేతికత పరిజ్ఞానాన్ని అందించే విధంగా యువ శాస్త్రవేత్త లు , ఉత్సాహవంతులతో కలిసి నెక్స్ట్ జనరేషన్ సంస్థ పనిచేయడం అభినందనీయమని శ్రీధర్ బాబు అన్నారు ...ఎలక్ట్రానిక్ , సాఫ్ట్‌వేర్ రంగాలకు సంబంధించి కొత్త పరిశోధనలలో నూతన పేటెంట్ లు పొందే విధంగా యంగ్ సైంటిస్టు లతో కలిసి కృషి చేయాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు ...ఈ కార్యక్రమంలో ఏపి మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు మెంబర్ సతీష్ రెడ్డి , నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ ఛైర్మన్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ




నేరేడుచర్ల //మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):మున్సిపాల్టీ పరిధిలో ఏడవ వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి భర్త పోకబత్తినీ శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా రామాపురం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ 01, 02 కేంద్రంలో,శాంతినగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో, జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోట్స్ బుక్స్, పలకలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, గ్రామస్తులు పత్తిపాటి రమేష్,సామ సురేష్, పాశం వినయ్,వాసా అశోక్, మధు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధురి, మజిత, అంగన్వాడీ టీచర్లు చింతమల్ల ప్రీతి,వాసా అన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్యూటీ పార్లర్ శిక్షణ కోర్సును ప్రారంభించిన ఎంఈఓ శంకర్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 6:మెదక్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (గర్ల్స్) లో విద్యార్థినులను వృత్తి నైపుణ్యాలతో సాధికారత కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు బ్యూటీ పార్లర్ శిక్షణా కోర్సును శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంఈఓ ఆర్. శంకర్ మాట్లాడుతూ యువతుల భవిష్యత్తుకు నైపుణ్యాభివృద్ధి చాలా ముఖ్యమని అన్నారు. బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగానికి సంబంధించిన శిక్షణ కోర్సులు యువతులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకుదోహదపడతాయని తెలిపారు. విద్యార్థినులు ప్రొఫెషనల్ బ్యూటీ టెక్నిక్స్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో స్వంతంగా బ్యూటీ పార్లర్లు, సలోన్లు ప్రారంభించడమే కాకుండా బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కూడా

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట /దౌల్తాబాద్, మార్చి 06:దౌల్తాబాద్ మండలం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. డీఈవోగా అయాజ్, మండల విద్యాధికారిగా వర్షిత, ప్రధానోపాధ్యాయురాలుగా మనస్విని తోపాటు పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి